పద్మాలయా ఆర్ట్ పిక్చర్స్
పాడిపంటలు
ఈస్ట్‌మన్ కలర్
నిర్మాత: జి. ఆదిశేషగిరిరావు B.Sc. కథ, దర్శకత్వం: పి. చంద్రశేఖరరెడ్డి... స్క్రీన్‌ప్లే: జి. హనుమంతరావు

నటీనటులు

కృష్ణ	విజయనిర్మల
గుమ్మడి	లత
జగ్గయ్య	అంజలీదేవి
నాగభూషణం	కృష్ణకుమారి
కాంతారావు	సూర్యకాంతం
ప్రభాకరరెడ్డి	ఛాయాదేవి
చంద్రమోహన్	జి. నిర్మల
రామ్మోహన్	అనిత
అల్లురామలింగయ్య	బేబి డాలీ
మాడా	జయమాలిని
సాక్షి రంగారావు	రమాప్రభ

కాకరాల, కొంగర జగ్గారావు, ఆనందమోహన్,
రాఘవేంద్రరావు, వి. జగదీష్

కథ, దర్శకత్వం :

పి. చంద్రశేఖరరెడ్డి, B. A.,

నిర్మాత :

జి. ఆదిశేషగిరిరావు, B. Sc.,

పంపిణీదార్లు

ఆంధ్ర : తారకరామా
సీడెడ్ : నవభారత్ ఫిలింస్
నైజాం : శ్రీ తారకరామా

ఇందులో ఏముంది ?.........

❋ అచ్చమైన తెలుగుగ్రామాల వాతావరణంలో చిత్రీక రించి, సరైన తెలుగురైతుల ప్రతిబింబాలతో రూపొందించిన చిత్రం ! 'పాడిపంటలు'

❋ గుంటూరు, కృష్ణ, గోదావరి, విశాఖ జిల్లాలలోని గ్రామాలలో, ప్రాజెక్టులతో నిర్మించిన చిత్రం !
'పాడిపంటలు'

❋ తెలుగువారందరికీ తమ తమ బంధుమిత్ర పరివార జీవితాల్నీ, ప్రకృతినీ, సమస్యల్నీ కళ్ళకుకట్టి, హృద యాలను దోచుకునే చిత్రం ! 'పాడిపంటలు'

❋ సహజమైన గ్రామీణవాతావరణం ప్రతిబింబిస్తూ, పల్లె పట్టుల్లోని ప్రేమానురాగాలకు, అందచందాలకు దర్పణం ! 'పాడిపంటలు'

❋ మీ కథ, మీ చుట్టూమెదిలే నాలుగు కుటుంబాలకథ !
'పాడిపంటలు'

❋ ఎడ్లు, ఎడ్లబళ్ళపందాలు విశేషాకర్షణలుగాగల చిత్రం!
'పాడిపంటలు'

—— పా ట లు ——

పాట 1

రచన : ఆచార్య ఆత్రేయ

పాడినవారు : పి. సుశీల, ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం

పల్లవి : ఇరుసులేని బండి ఈశ్వరుని బండి
చిరతలే లేనిది చిన్నోడి బండి
ఆఁ...తొట్టిలో ఉన్నాడు జగమొండి
వాడి దూకుడికి ఆగలేరు తప్పుకోండి

చరణం 1: వయసులోనే ఉన్నది దూకుడన్నది
దాన్ని ఎగటోసే చిన్నది పక్కనున్నది
చిన్నదాని చేతిలో చిరతలున్నవి
ఎంత చెలరేగినా నీకు హద్దులున్నవి
హద్దులన్ని సద్దులేని ముద్దులతో చెరిగిపోతవి
తందనా తననాన తందనాన ॥ఇరుసులేని॥

చరణం 2: ఎగిరెగిరిపడుతున్న కోడెగిత్తలు
అది ఏనాడు మోయాలి మోపెడంతలు
ఎత్తుపల్లం చూస్తేనే ఇన్నిగంతులు
మనది మెత్తనైన దారైతే ఏల పంతాలు
పగ్గాలు లేనినాడు పంతాలు గెలవలేవు
దసరిగరిసనిద దదద
సనిసరిసని దప పపప ॥ఇరుసులేని॥

చరణం 3: పచ్చని వరిచేను పరువంలో ఉన్నది
పైరగాలి తగలగానె పులకరించుచున్నది
పులక పులకలో వలపు గిలిగింత ఉన్నది
వలపుపంట ఎప్పుడని కలలు గంటున్నది
సంకురేత్రి పండుగకే సంబరాలు కాసుకున్నవి
హైహాయ్ ॥ఇరుసులేని॥

పాట 2

రచన : పాడినవారు :
కొ న రా జు పి. సుశీల, ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం

సాకి : ప్రొద్దెక్కువచ్చి మన పిల్లకాలువలు
నురుగులు గ్రక్కుతూ పరుగులుతీయాలి
వన్నె చిన్నెల పైరు కన్నె సింగారించి
నును సిగ్గుతో తలవంచుకోవాలి

పల్లవి : ఆడుతూ పాడుతూ ఆనందంగా వసంతమాడాలి
జోరుగ వసంతమాడాలి
వెలవెల బోయె బ్రతుకుల్లోన
వెన్నెలగాయాలి
చల్లని వెన్నెల గాయాలి

చరణం 1: పాడిపంటలు పల్లెసీమలను
పచ్చపచ్చగా చెయ్యాలి
ధాటిమీరగా గిత్తలజోడు
పోటుగరంకె లెయ్యాలి
ముసి ముసి నవ్వులు ముఖాలలోన
గుస గుసలాడాలి
కష్టజీవి తన కలలు ఫలించి
మీసంపై చెయి వెయ్యాలి
॥ఆడుతూ పాడుతూ॥

చరణం 2: నీ ఒయ్యారం ధాన్యలక్ష్మికి
ఒంపులు సొంపులు దిద్దాలి
సిగలో చెక్కిన పూలచెండు
భూదేవికి హారంకావాలి
ఓరచూపులతో తియ్యని తలపులు
ఉక్కిరి బిక్కిరి చెయ్యాలి
ఏటేటా ఈ వసంతాలలో
తడిసి ముద్దై తీరాలి
మనం తడిసి ముద్దై తీరాలీ ॥ఆడుతూ పాడుతూ॥

పాట 3

రచన :
మోదుకూరి జాన్సన్

పాడినవారు :
ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం

పల్లవి : మన జన్మభూమి - బంగారుభూమి
పాడిపంటలతో - పసిడిరాసులతో కళకళలాడేజననీ
॥మనజన్మభూమి॥

చరణం 1: రైతులేనిదే - రాజ్యం లేదని
ఎద్దుల గంటలు మ్రోగినప్పుడె
నీలాకాశం నుదిటిన తిలకం నిండుగా దిద్దుకుంటుంది
రైతు పాదమే - రామపాదమై
పిల్లగాలులు - పాడినంతనే!
అణువు అణువూ - అన్నపూర్ణయై
ప్రేమతో పులకరిస్తుంది
మమతల మాగాణి - మన జననీ ॥మనజన్మభూమి॥

చరణం 2: నాగలితో - నమస్కరించి
పారలతో - ప్రణమిల్లి
గుండె - గుప్పెటబట్టి
గుప్పెడు ప్రాణం చల్లితే
గంగ, యమున, గోదావరి, కృష్ణలే
పాలపొంగులై ప్రవహించి
కుప్పతెప్పలుగ - పురులు పొర్లగ ప్రాణం పంటగ
ప్రసవించే జననీ
పచ్చిబాలింతరాలు - మన జననీ
॥మన జన్మభూమి॥

చరణం 3: నల్లనిరాముని - అల్లరికృష్ణుని
పాదాలతో - చల్లబడిన
నల్లరేగడభూమీ -
బోసు, భగత్‌సింగ్, బాపూ, నెహ్రూ త్యాగాలతో
ఊపిరి పీల్చిన భూమీ
అల్లూరి సీతారామరాజు రక్తంతో

వీరరక్తంతో
తడిసి తరించి రత్నగర్భగా-రాణకెక్కిన జననీ
రతనాల గన్న జననీ
భాష ఏదైనా - వేషమేదైనా
భారతీయులందరు - ఒకటేనంటూ
బిడ్డలందరికి ఒకే బావుటా
నీడగ నిల్చిన జననీ
విశ్వనివాళులందిన జననీ
మాతలకు మాత
మన భరతమాత ॥మనజన్మభూమి॥

పాట 4

రచన : ఆత్రేయ

పాడినవారు : పి. సుశీల, వసంత

పల్లవి : అట్లతద్దోయ్ ఆరట్లోయ్
ముద్దపప్పోయ్ మూడట్లోయ్
ముద్దుగుమ్మ పట్నంపోబొమ్మకు
వడ్డిద్దాం వేడట్లోయ్

చరణం 1: కమ్మని కొబ్బరి నీళ్ళను
కలీ చేసే దెందుకూ
కైపున మునిగే దెందుకూ
చిగురాకంటి పెదవులను
పొగతో మాడ్చే దెందుకు
పూతలు పెట్టే దెందుకు
మాగాలి వెలుగూనీరు
కావలిస్తేంత కైపెక్కిస్తాయ్
పాలు వెన్న మీగడలు
పడుచుదనానికి వన్నెలు తెసాయ్ ॥అట్లతద్దోయ్॥

చరణం 2: బట్టలు వేసేదెందుకు
ఒంటిని కప్పేటందుకు
కంటికి నచ్చేటందుకు

బట్టు బయలుగా బయటెట్టేవి - బట్టలుకాలేవు
పిడికిలి మూసి పెట్టినప్పుడే
అందానికి అందంవచ్చేది ॥అట్లతద్దోయ్॥

చరణం 3: కట్టు బొట్టు జుట్టు
పుట్టుక తెలిపేవి
పట్టుని నగలే అవి
హద్దు పద్దు అణకువలు
విద్యను మించేవి
ముద్దులు పెంచేవి
చేతికి పెట్టు గోరింటాకు
కళ్ళకు దిద్దు కాటుకరేకు
తెలుగుతనాన్ని పుణికి పుచ్చుకో
తెలుగు పిల్లగా పేరు తెచ్చుకో ॥అట్లతద్దోయ్॥

పాట 5

రచన : పాడినవారు :
డా॥ సి. నారాయణరెడ్డి ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం

పల్లవి : నీతి న్యాయం మంచీ మమత
నీటిమీది రాతలురా !
అనురాగాలు ! అనుబంధాలు
అన్నీ గాలిమూటలురా ॥నీతి న్యాయం॥

చరణం 1 రతనాలను పండించిన హృదయం
రాళ్ళలోన నిటూర్చింది !
అనుబంధాలను తెంచిన స్వార్థం
అందలాలపై ఊరేగింది !
తెల్లని వెలుగూ చీకటి రొదలో
తల్లడిల్లిపోతున్నది !
నల్లని చీకటి నడిబజారులో
ఒళ్ళు విరుచుకొని తిరుగుతున్నది ॥నీతి న్యాయం॥

చరణం 2: పిల్లికి బిచ్చంవేయని లోభి
ఇల్లంతా సిరి మూల్గింది !

లేదనకుండా పెట్టేతల్లి
లోగిలి బావురుమంటుంది
కొమ్మా గూడూ కోరిన చిలకమ్మ
తుమ్మ ముళ్ళపై నిలిచింది।
మనసేలేని వయ్యారిబొమ్మ
మల్లెపూలపై నడిచింది ॥నీతి। న్యాయం॥

చరణం 3: మట్టికి ఉండే సహనగుణం
మనసులలోన లేదురా।
పశువులకుండే విశ్వాసం
మనుషులలో కనరాదురా।
కమ్మని మమతలు పంచేవారికి
కడకు దొరికేది చేదురా।
ఆత్మబలముంటే ఆ చేదైనా
అమృతం కాకపోదురా ॥నీతీ న్యాయం॥

పాట 6

రచన : శ్రీశ్రీ

పాడినవారు : ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం

పల్లవి : పనిచేసే రైతన్నా
పాటుబడే కూలన్నా
రండోయ్ - రారండోయ్
మనకలలు పండే రోజొచ్చింది ॥రారండోయ్॥

చరణం 1: చేతినిండ పని ఉంది
చేతుల్లో బలం ఉంది
కొండల్నే పిండిచేసి
వరదలకూ కరువులకూ
ఆనకట్ట కట్టేద్దాం
జలాలతో పొలాలనే పండిద్దాం
జనాలలో ఆనందం నింపిద్దాం ॥పనిచేసే॥

చరణం 2: నేలమనది నింగి మనది

గాలి, నీరు, వెలుగు మనవి
అదును చూసి, పదును చేసి
అన్నిటిని అదుపు జేసి
మనదారికి మళ్ళిద్దాం
తరుగులేని సంపదలే కురిపిద్దాం
చెరిగిపోని చరిత్రనే సృష్టిద్దాం ॥పనిచేసే॥

పాట 7

రచన
ఆత్రేయ

పాడినవారు :
ఎల్. ఆర్. ఈశ్వరి, వసంత

పల్లవి : చేసుకుందాం గాలానైట్
వేసుకుందాం బ్లాక్ ఎండ్ వైట్
చెప్పుకుందాం తెల్లారాక
హాల్లో హాల్లో గుడ్ నైట్


చరణం 1: ఈరోజు పుట్టింది ఈ బ్యూటి
తానిస్తుంది మీకు వెట్ పార్టి
తాగుతా చూస్కో నీతోటి
ఢీం తస్సదియ్య నాటుకంటె ఘాటేంటి
నాటుంటె నీకంత ఇష్టమేమిటి
చాలకుంటే వేసుకో, నీటొకటి
అబ్బో ! అగ్గల్లే దిగుతుంది కడుపులోకి
ఇది ఇసమల్లే ఎక్కుతోంది తలలోకి ॥చేసుకుందాం॥

చరణం 2: గుక్కెడు సుక్కా ఏసుక చూడూ
రెక్కకు రెక్కలు వస్తాయి
రెక్కలువచ్చి రేత్రికి రేత్రి
చుక్కలతో నిను చేరుస్తాయి
చుక్కలతోటి, కలిసి మెలిసి
ఆడుకుందాం రాక్ ఎండ్ రోల్
చక్కని చంద్రుని క్రిందకు పిలిచి
చేసేద్దాం ఏప్రిల్ ఫూల్ ॥చేసుకుందాం॥

సాంకేతిక నిపుణులు

స్క్రీన్ ప్లే :	జి. హనుమంతరావు
మాటలు :	త్రిపురనేని మహారధి
పాటలు :	శ్రీశ్రీ, ఆత్రేయ, సి. నారాయణరెడ్డి, కొసరాజు, మోదుకూరి జాన్సన్
సంగీతం :	కె. వి. మహదేవన్
నేపథ్యగానం :	యస్. పి. బాలసుబ్రహ్మణ్యం, సుశీల, ఎల్. ఆర్. ఈశ్వరి, వసంత
కళ :	కె. రామలింగేశ్వరరావు
నృత్యాలు :	శ్రీనివాస్
దుస్తులు :	వి. యస్. గాంధి
ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్ :	యస్. పి. వెంకన్నబాబు
స్టిల్స్ :	డి. రాధాకృష్ణమూర్తి
పబ్లిసిటీ ఇన్-ఛార్జి :	మోహన్‌కుమార్
,, డిజైన్స్ :	గంగాధర్
అడ్వర్టయిజింగ్ కన్సల్టెంట్స్ :	తారకరామా అడ్వర టైజర్స్, విజయవాడ
సాంగ్స్ రికార్డింగ్ & రీరికార్డింగ్ :	ఏ. ఆర్. స్వామినాధన్ (విజయాగార్డెన్స్)
మేకప్ ఛీఫ్ :	సి. మాధవరావు
కేశాలంకరణ :	తానారపు భాస్కరరావు, పార్వతి
అసోసియేట్ ఎడిటర్స్ :	కె. నాగేశ్వరరావు, కురియాకోస్
సౌండ్ ఎడిటర్ :	వి. జగదీష్, S. I. C. A.
ప్రొడక్షన్ కంట్రోలింగ్	జి. సత్యరాజు
లొకేషన్ మేనేజర్స్ :	ఏ. రామమోహనరావు (రాంబాబు) ఇ. రాజగోపాలరావు
అసోసియేట్ డైరెక్టర్స్ :	మన్నె రాధాకృష్ణ, గుమ్మడి శ్రీనివాస్, కంచర్ల పూర్ణచంద్రరావు, పోలవరపు శరత్
ఛీఫ్ ఎడిటర్ :	కోటగిరి గోపాలరావు
డైరెక్టర్ అఫ్ ఫొటోగ్రఫీ :	పుష్పాల గోపీకృష్ణ

...లారా... ...కేరమకృష్ణా, విజయవాడ-3.



పద్మాలయా ఆర్ట్ పిక్చర్స్
పాడిపంటలు
ఈస్ట్‌మన్ కలర్
నిర్మాత: జి. ఆదిశేషగిరిరావు B.Sc. కథ-దర్శకత్వం: పి. చంద్రశేఖరరెడ్డి B.A. స్క్రీన్‌ప్లే: జి. హనుమంతరావు
ఆంధ్ర: తారకరామ ఫిలింస్ సీడెడ్: నవభారత్ ఫిలింస్ నైజాం: శ్రీ తారకరామా ఫిలింస్
వెల : 0- పై.